అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
మంగళవారం 12, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :236 | పేజీలు :05

మేం నడిపించిందే వేదం..!

02

- వ్యవస్థనే మేనేజ్ చేస్తున్న ఏఎమ్మార్, లారీ కాంట్రాక్టర్లు
- ఎవరికైనా ఓ రేట్ కట్టిస్తున్నామంటూ భింకం
- బట్టబయలుగా తిరుగుతున్న ఓవర్ లోడ్ బొగ్గు లారీలు
- స్టిక్కర్లు అంటించుకుని ఓవర్ లోడ్ ప్రయాణం
- మామూళ్ల మైకంలో నిద్రిస్తున్న అధికారులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని తాడిచర్లలో పారిశ్రామిక పరాన్నజీవులు శృతిమించిపోతున్నారు. ధనముందనే అహకారంతో దౌర్జన్యం చేయొచ్చనే ఆలోచనలో మిడిసిపోతున్నారు. అడ్డొచ్చే ఎంతటి వారినైనా అవలీలగా ధనబలంతో ఏలొచ్చనే మీమాంసలో ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. సహజ సిద్దమైన ప్రకృతిని వారికిష్టమైన విధంగా దోచుకు తీసుకెళ్తూ ఇక్కడ మేం చెప్పిందే వేదమంటూ భింకం ప్రదర్శిస్తున్నారు. తాడిచర్ల ఓపెన్ కాస్టులో బొగ్గు బాగోతం బహిరంగ రహస్యమే అయినా పట్టించుకోవాల్సిన వ్యవస్థ మౌనంగా ఉండడంపై పలు రకాల సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కుతూ దర్జాగా బొగ్గు ఓవర్ లోడ్ దందాను తెరలేపి నడిపిస్తుండగా అక్రమ వ్యాపారాన్ని ఎవరూ పట్టించుకోలేని విధానం పట్ల ప్రజలు ఇక్కడందరికీ మామూళ్లేనా అంటూ పెదవి విరుస్తున్నారు.

– అక్షర దర్బార్, కాటారం

కారు, బైక్ ఢీ.. ఇద్దరు మృతి

- మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- మృతులు అమర్‌సింగ్ తండా వాసులుగా గుర్తింపు

05

మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం వడ్డే కొత్తపల్లి గ్రామం వద్ద మంగళవారంరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతులు అమర్‌సింగ్ తండావాసులుగా స్థానికులు గుర్తించారు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. –అక్షరదర్బార్, తొర్రూరు



భూపాలపల్లిలో 'ఆమ్దాని' తీరు

త్రూ ట్రాన్స్ పోర్టర్స్!

- బొగ్గు రవాణాలో ఓవర్ లోడ్ అమలుపై వాహనదారులకు హెల్ప్
- ట్రాన్స్ పోర్టర్ల ద్వారా నెలవారీ వసూళ్లకు అవగాహన
- ఒక్కో అద్దె లారీ ద్వారా నెల నెలా మామూళ్ల పేర రూ.3 వేలు కట్?
- జిల్లాలో వందలాది లారీల ద్వారా బొగ్గు రవాణా.. రూ.లక్షల కలెక్షన్
- రవాణా శాఖలోని ఓ అధికారి 'ఓవర్' దందా
- ఓవర్ లోడ్ కు గ్రీన్ సిగ్నల్ తో పాడవుతున్న రోడ్లు, వంతెనలు

రవాణా శాఖలోని ఓ అధికారి భూపాలపల్లి జిల్లాలో అక్రమార్జన కోసం ఆయా రంగంలో ఒక్కో విధానాన్ని అమలు చేస్తూ తన ప్రత్యేకత చాటుతున్నట్లు తెలిసింది. బొగ్గు, ఇసుక, బూడిద రవాణా చేస్తున్న వాహనాల యజమానుల నుంచి ఓవర్ లోడ్ పేరిట దర్జాగా వసూళ్ల దందా నిర్వహిస్తున్న ఆయన బొగ్గు రవాణా చేస్తున్న వాహనదారుల నుంచి ట్రాన్స్ పోర్టర్ల ద్వారా తన 'ఓవర్' కలెక్షన్ కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కోల్ ట్రాన్స్ పోర్టర్ల చొరవతో కుదిరిన డీల్ ప్రకారం నెలవారీ మామూళ్లు 'ఆమ్దాని' ఖాతాలో జమవుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కోల్ ట్రాన్స్ పోర్టర్లు కొందరు అవగాహన ప్రకారం బొగ్గు రవాణా చేస్తున్న తమ వాహనాలకు సంబంధించినవే కాకుండా తమ ట్రాన్స్ పోర్టు నుంచి అద్దెపై బొగ్గు రవాణా చేస్తున్న వాహనాలకు సంబంధించిన మామూళ్లను కూడా అధికారికి నెల నెలా ముట్ట చెబుతున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు తమ వద్ద అద్దెపై బొగ్గు రవాణా చేస్తున్న ఒక్కో లారీ నుంచి ప్రతినెల మామూళ్ల పేర రూ.3 వేల చొప్పున డబ్బు కట్ చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ లెక్కన భూపాలపల్లిలోని సింగరేణి గనుల నుంచి బొగ్గు రవాణా చేస్తున్న లారీలను పక్కన పెడితే కేవలం ఇక్కడి కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు(కేటీపీపీ)కి సుమారు 200 లారీల ద్వారా బొగ్గు రవాణా జరుగుతున్నందున ప్రతినెల 'ఆమ్దాని' ఖజానాకు అక్రమంగా ఎంత ఆదాయం సమకూరుతుందనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

– అక్షరదర్బార్, నిఘా విభాగం

02

అర్హులకే లైసెన్స్

- గత ప్రభుత్వంలో అనర్హులకు, లీడర్ల బినామీలకు షాపులు
- దుకాణాల కేటాయింపుపై ప్రత్యేక కమిటీతో విచారణ
- అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు..
- లక్ష్మీపురం మార్కెట్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

04

దాడి వెనుక కుట్ర !

- లగచర్ల ఘటనను సీరియస్‌గా తీసుకున్న రేవంత్ సర్కార్
- వికారాబాద్ జిల్లాలో 55 మంది అరెస్ట్..
- 3 మండలాల్లో ఇంటర్నెట్ బంద్..
- ఘటనపై నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన
- కఠినంగా శిక్షించాలని ఉద్యోగ జేఏసీ డిమాండ్

05

లైంగిక వేధింపులు

- సీడబ్ల్యూసీ మెంబర్‌పై మహిళా ఉద్యోగి ఫిర్యాదు
- తోటి ఉద్యోగులతో సహా చైర్‌పర్సన్‌ను కలిసిన బాధితురాలు
- విషయం బయటకు రాకుండా అధికారుల జాగ్రత్తలు
- హన్మకొండ బాల రక్షా భవన్‌లో ఘటన

04

మంగళవారం
12.11.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

త్రూ ట్రాన్స్ పోర్టర్స్!

భూపాలపల్లిలో 'ఆమ్దాని' తీరు

- బొగ్గు రవాణాలో ఓవర్ లోడ్ అమలుపై వాహనదారులకు హెల్ప్
- ట్రాన్స్ పోర్టర్ల ద్వారా నెలవారీ వసూళ్లకు అవగాహన
- ఒక్కో అద్దె లారీ ద్వారా నెల నెలా మామూళ్ల పేర రూ.3 వేలు కట్?
- జిల్లాలో వందలాది లారీల ద్వారా బొగ్గు రవాణా.. రూ.లక్షల కలెక్షన్
- రవాణా శాఖలోని ఓ అధికారి 'ఓవర్' దందా
- ఓవర్ లోడ్ కు గ్రీన్ సిగ్నల్ తో పాడవుతున్న రోడ్లు, వంతెనలు

అక్షరదర్బార్, నిఘా విభాగం :

రవాణా శాఖలోని ఓ అధికారి భూపాలపల్లి జిల్లాలో అక్రమార్జన కోసం ఆయా రంగంలో ఒక్కో విధానాన్ని అమలు చేస్తూ తన ప్రత్యేకత చాటుతున్నట్లు తెలిసింది. బొగ్గు, ఇసుక, బూడిద రవాణా చేస్తున్న వాహనాల యజమానుల నుంచి ఓవర్ లోడ్ పేరిట దర్జాగా వసూళ్ల దందా నిర్వహిస్తున్న ఆయన బొగ్గు రవాణా చేస్తున్న వాహనదారుల నుంచి ట్రాన్స్ పోర్టర్ల ద్వారా తన 'ఓవర్' కలెక్షన్ కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కోల్ ట్రాన్స్ పోర్టర్ల చొరవతో కుదిరిన డీల్ ప్రకారం నెలవారీ మామూళ్లు 'ఆమ్దాని' ఖాతాలో జమవుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కోల్ ట్రాన్స్ పోర్టర్లు కొందరు అవగాహన ప్రకారం బొగ్గు రవాణా చేస్తున్న తమ వాహనాలకు సంబంధించినవే కాకుండా తమ ట్రాన్స్ పోర్టు నుంచి అద్దెపై బొగ్గు రవాణా చేస్తున్న వాహనాలకు సంబంధించిన మామూళ్లను కూడా అధికారికి నెల నెలా ముట్ట చెబుతున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు తమ వద్ద అద్దెపై బొగ్గు రవాణా చేస్తున్న ఒక్కో లారీ నుంచి ప్రతినెల మామూళ్ల పేర రూ.3 వేల చొప్పున డబ్బు కట్ చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ లెక్కన భూపాలపల్లి లోని సింగరేణి గనుల నుంచి బొగ్గు రవాణా చేస్తున్న లారీలను పక్కన పెడితే కేవలం ఇక్కడి కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు(కేటీపీపీ)కి సుమారు 200 లారీల ద్వారా బొగ్గు రవాణా జరుగుతున్నందు ప్రతినెల 'ఆమ్దాని' ఖజానాకు అక్రమంగా ఎంత ఆదాయం సమకూరుతుందనేది ప్రస్తుతం చర్చినీయాంశమైంది.

- దర్జాగా ఓవర్ లోడ్

సింగరేణి సంస్థకు చెందినవి భూపాలపల్లి ప్రాజెక్టు పరిధిలో నాలుగు భూగర్భ ఘనులు, రెండు ఓపెన్ కాస్ట్ ల నుంచి ప్రతిరోజు సుమారు 25వేల నుంచి 28 వేల టన్నుల వరకు బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ఇందులో నుంచి సుమారు ఐదు నుంచి ఆరు వేల టన్నుల బొగ్గు గణపురం మండలం చెల్పూర్ వద్ద గల కేటీపీపీకి లారీల ద్వారా రవాణా అవుతుంది. ఇదిలా ఉంటే మల్హార్ మండలంలోని తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ నుంచి ప్రతిరోజు సుమారు 7 నుంచి 9వేల టన్నుల బొగ్గు లారీల ద్వారా రోడ్డు మార్గంలో కేటీపీకి రవాణా అవుతుంది. ఇలా కేవలం ఒక కేటీపీపీకి ప్రతిరోజు సుమారు 13 నుంచి 15 వేల టన్నుల బొగ్గు రవాణా దాదాపు 200 లారీల ద్వారా జరుగుతున్నట్లు అంచనా. ప్రధానంగా కేటీపీపీకి బొగ్గు రవాణా చేస్తున్న లారీలు ఓవర్ లోడ్ తో తిరుగుతున్నాయని ప్రజల నుంచి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు అనేక సందర్భాల్లో ఫిర్యాదులు అందాయి. ఓవర్ లోడ్ కోసం ఈ లారీల ఓనర్లు ప్రత్యేకంగా తమ లారీ బాడీకి పట్టీలతో ఎక్కువ బొగ్గు రవాణా జరిగే విధంగా మాడిఫికేషన్ తో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దీంతో కేటీపీకి బొగ్గు రవాణా చేస్తున్న లారీలు ఓవర్ లోడ్ తో తిరుగుతున్నాయనేది స్పష్టం అవుతుంది. తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుంచి ఓవర్ లోడ్ తో బయలుదేరే బొగ్గు లారీలు రోడ్డు మార్గంలో కాటారం మీదుగా జాతీయ రహదారిపై నుంచి కేటీపీపీకి చేరుకుంటున్నాయి. ఈ క్రమంలో తాడిచెర్ల నుంచి కేటీపీపీ వరకు ఓవర్ లోడుతో వెళ్తున్న బొగ్గు లారీలను చూసి రోడ్డు మార్గంలో ఉన్న గ్రామాలు, మండల కేంద్రాల వద్ద జనం భయపడిపోతున్నారు. అంతేకాదు ఓవర్ లోడ్ తో బొగ్గు రవాణా చేస్తున్న లారీల వల్ల రహదారులు, వంతెనలు పాడైపోతున్నాయి. వీటిపై ప్రయాణం జనానికి ప్రమాదకరంగా మారుతుంది. అధికారులు మాత్రం ఇదేమి పట్టనట్టు బొగ్గు రవాణాలో ఓవర్ లోడ్ విధానం కొనసాగేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుండటం సర్వత్రా చర్చనీయాంశమైంది.

- వసూళ్ల పర్వం

బొగ్గు నిల్వలకు అంతరాయం కలగకుండా ఓవర్ లోడ్ విధానానికి చూసి చూడనట్లు ఉంటున్నామని చెబుతున్న అధికారుల్లో కొందరు ఓవర్ లోడ్ కు హెల్ప్ చేస్తున్నామని వసూళ్లకు పాల్పడుతుండటం ఇక్కడ చర్చనీయమైంది. ముఖ్యంగా కేటీపీపీకి బొగ్గును రవాణా చేయడంలో ఎనిమిది తొమ్మిది మంది ట్రాన్స్ పోర్టర్లు కీలక పాత్ర వహిస్తున్నట్లు తెలిసింది. వీరిలో కొందరికి సొంత లారీలు, టిప్పర్లు ఉండగా మరికొందరు అద్దె లారీల ద్వారా బొగ్గు రవాణా చేస్తున్నట్లు సమాచారం. ఓవర్ లోడ్ జోలికి రాకుండా ముందుగానే ఈ రవాణాదారులు సంబంధిత అధికారుల్లో కొందరితో డీల్ కుదుర్చుకొని సాఫీగా తమ 'ఓవర్' దందా సాగిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో 'ఆమ్దాని' ఖజానాకు నెలనెలా ఓవర్ లోడ్ కలెక్షన్ రూ.లక్షలు జమ అవుతుందనే టాక్ ఇక్కడ ఉంది. అంతేకాదు ఇసుక రవాణా, ఇతర లారీల ద్వారా సదరు అధికారి కలెక్షన్, విధానంపై రేపటి సంచికలో పూర్తి వివరాలు.

ఇక్కడ.. మేం నడిపించిందే వేదం!

- వ్యవస్థనే మేనేజ్ చేస్తున్న ఏఎమ్మార్, లారీ కాంట్రాక్టర్లు
- ఎవరికైనా ఓ రేట్ కట్టిస్తున్నామంటూ భింకం
- బట్టబయలుగా తిరుగుతున్న ఓవర్ లోడ్ బొగ్గు లారీలు
- స్టిక్కర్లు అంటించుకుని ఓవర్ లోడ్ ప్రయాణం
- మామూళ్ల మైకంలో నిద్రిస్తున్న అధికారులు

ఓవర్ లోడుతో వెళ్తున్న బొగ్గు లారీలు

అక్షర దర్బార్, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని తాడిచర్లలో పారిశ్రామిక పరాన్నజీవులు శృతిమించిపోతున్నారు.ధనముందనే అహకారంతో దౌర్జన్యం చేయొచ్చనే ఆలోచనలో మిడిసిపోతున్నారు. అడ్డొచ్చే ఎంతటి వారినైనా అవలీలగా ధనబలంతో ఏలొచ్చనే మీమాంసలో ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. సహజ సిద్ధమైన ప్రకృతిని వారికిష్టమైన విధంగా దోచుకు తీసుకెళ్తూ ఇక్కడ మేం చెప్పిందే వేదమంటూ భింకం ప్రదర్శిస్తున్నారు. తాడిచర్ల ఓపెన్ కాస్టులో బొగ్గు బాగోతం బహిరంగ రహస్యమే అయినా పట్టించుకోవాల్సిన వ్యవస్థ మౌనంగా ఉండడంపై పలు రకాల సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కుతూ దర్జాగా బొగ్గు ఓవర్ లోడ్ దందాను తెరలేపి నడిపిస్తుండగా అక్రమ వ్యాపారాన్ని ఎవరూ పట్టించుకోలేని విధానం పట్ల ప్రజలు ఇక్కడందరికీ మామూళ్లేనా అంటూ పెదవి విరుస్తున్నారు.

మైకం నుంచి తేరుకోని అధికారులు

ఇంతలా బొగ్గు బాగోతం నడస్తున్నా పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులకు పారిశ్రామికులు ఇచ్చే మామూళ్ల మైకం నుండి తేరుకోకుండా నిద్రావస్థలో ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ప్రధాన రహదారుల వెంట పోలీస్ స్టేషన్లు, రవాణ శాఖ కార్యాలయాలు ఉన్నప్పటికీ అవేం మాకు కనబడట్లేదన్నట్లుగా వ్యవహరిస్తుండడం గమనార్హం. కాగా వారిలో కొందరికీ నెలనెలా చొప్పున సీల్డ్ కవర్లలో ఆమ్యామ్యాలు అందుతున్నాయని అందుకే వారంతా ఒక ఒప్పందంగా ఉంటున్నారన్నది బహిరంగా రహస్యమనే చెప్పుకోవచ్చు. ఓ వైపు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బొగ్గు ఓవర్ లోడ్ లారీలపై సీరియస్ గానే ఉంటుండగా అవేమి ఆయన వద్దకు రాకుండా అందరినీ మెయింటేన్ చేస్తున్న తీరు ఔరా అనిపిస్తున్నది.ఇంతలా బొగ్గు ఓవర్ లోడ్ లారీలు బరితెగిస్తూ బయలుదేరుతుండగా చూస్తూ అధికార వ్యవస్థ ఎందుకు మౌనంగా ఉంటుందంటూ పలువురు పలురకాలుగా చర్చించుకుంటున్నారు.

ఆగని ఓవర్ లోడ్ బొగ్గు లారీలు

లారీ ట్రాన్స్ పోర్టు అసోసియేషన్ కాంట్రాక్టర్లు, ఏఎమ్మార్ కంపెనీల ధన దాంపత్యం ముందు జిల్లా పాలక అధికార యంత్రాంగం మోకరిల్లుతు న్నది. క్లియర్ కట్ ఫోటో ఆధారాలతో సహా బొగ్గు లారీలు బాజాప్తా తిరుగుతున్నా పట్టించుకోకపోవడంలో ఉన్న ఆంతర్యమేమిటనే చర్చ ప్రజల్లో జరుగుతున్నది. నల్ల బంగారాన మనే ప్రకృతిని ప్రసాదించిన మల్హార్ మండలాన్ని డెవలప్ చేయాల్సింది ఉండగా ఆ మండలాన్నే ఛిన్నాభిన్నం చేస్తూ ట్రాన్స్పోర్టు అసోసియేషన్ వ్యక్తులు ఏలుతున్న తీరు అందరినీ కలవరపెడుతున్నది. మల్లారం బ్రిడ్జి బీటలు వారుతుండగా తాడిచర్ల నుండి భూపాలపల్లి ప్రధాన రహదారులు రైలు పట్టాలుగా మారాయి. నిత్యం యాక్సిడెంట్లకు నిలయంగా మారుతున్నా ప్రజల్లో చైతన్యం కరువయ్యిందనే చెప్పుకోవచ్చు. సుమారు 200 లారీల్లో బొగ్గును ఓవర్ లోడ్తో రెండు, మూడు ట్రిప్పుల చొప్పునా తరలిస్తుంటే అధికారులు చేస్తున్న నౌకరేంటా అంటూ ప్రజలు ఆరా తీస్తున్నారు.

షీ టీం, సైబర్ క్రైంలపై అవగాహన

విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం

షీ టీం ఎస్సై సునంద

అక్షర దర్బార్, మరిపెడ : మండలంలోని ఎల్లంపేట హైస్కూల్లో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం లక్ష్యమని తెలిపారు. పాఠశాలలో కానీ, బయట కానీ, ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించి ఇబ్బంది కలిగించిన, లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన, తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. మహిళలపై, విద్యార్థినిలపై వేధింపులు జరిగినట్లయితే షీ టీం వాట్సప్ నెంబర్ 8712656935కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు భాస్కర రావు వారి అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది పార్వతి, రమేష్, మరిపెడ పోలీస్ స్టాఫ్ హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు మరియు కానిస్టేబుల్ రమేష్, శ్రీను,భరోసా సపోర్ట్ పర్సన్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న షీ టీమ్ ఎస్సై సునంద

మృతుడి కుటుంబానికి పరామర్శ..

అక్షరదర్బార్,దుగ్గొండి: ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మృతి చెందిన రైతు కుటుంబాన్ని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం పరామర్శించారు. మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన రైతు పరికెల గోవర్ధన్ కరెంటు షాక్ తో మరణించగా ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు,, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజేశ్వర చార్యులు ,నర్సంపేట బ్లాక్ యూత్ వర్కింగ్ అధ్యక్షులు ద్యాగం శివాజీ, మండల యూత్ వర్కింగ్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ మరియు సుకినే నాగరాజు, మండల నాయకులు బందారి ప్రకాష్ , అమ్మ రోహిత పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న తోకల శ్రీనివాస్ రెడ్డి

సర్వేను పరిశీలించిన ఇంచార్జ్ కమిషనర్ సుష్మ

అక్షర దర్బార్, పరకాల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల గణన సర్వేను మంగళవారం పరకాల పురపాలక సంఘం 14వ వార్డులో సమగ్ర కుటుంబ కుల గణన సర్వేను పరకాల మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సుష్మ ఆకస్మికంగా పరిశీలించారు. సర్వే అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. కుటుంబ సభ్యులకు అవగాహన కలిగిస్తూ సమాచారం తెలుసుకొని సర్వే ఫారంలో పూర్తిస్థాయిలో నింపాలని తెలిపారు. సర్వే అధికారులకు సహకరించి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ పూర్తిస్థాయిలో సర్వే అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గంజి వెంకటరెడ్డి పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నర్సంపేట, అక్షర దర్బార్ : పట్టణంలోని హరిజన వాడ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1991-92 సంవత్సరంలో ఏడో తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం నర్సంపేట లోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో తోటి మిత్రులతో గుర్తుచేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు.ఈకారకమంలో ఉపాధ్యాయులు సురేందర్, సాంబయ్య, కమల, సరోజినీ దేవి, రెహమాన్, కర్ణ కుమారి, రజాక్, పూర్వ విద్యార్థులు ఆగారపు స్వామి, శ్యామ్, కృష్ణ, యాకయ్య, ప్రవీణ్, నగేష్, అశోక్, శ్రీధర్, రవి, రవీందర్, రాజేందర్, శంకర్, యశోద, కవిత, ఉమా, సరిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బాధితులకు పుట్ట మధూకర్ పరామర్శ..

అక్షర దర్బార్ మల్హర్ : అధైర్య పడొద్దు.. బీఆర్ఎస్ అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తమ్మిశెట్టి సత్యనారాయణ, బండారి నరసింహ రామయ్య, కామ శ్రీనివాస్ కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అధైర్య పడొవద్దు బీఆర్ఎస్ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ చెప్యాల రామారావు,మాజీ సర్పంచ్ బూడిద మల్లేష్,బిఆర్ఎస్ నాయకులు యాదగిరి రావు,రాజేశ్వర్ రావు,బూడిద సదయ్య,అక్బర్,మధు,కుమార్,బాలయ్య పాల్గొన్నారు.

నివాలులర్పిస్తున్న పుట్టమధు

జాతరలో మెరుగైన సేవలు అందించాలి

డీఎంహెచ్ ఓ మధుసూదన్

అక్షర దర్బార్ ,రేగొండ : మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు 24 గంటల వైద్యం అందేలా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని డిఎమ్ హెచ్ఓ మధుసూదన్ అన్నారు.ఈ నెల 14 నుండి 18 వ తేది వరకు నిర్వహిస్తున్న జాతర సందర్భంగా స్థానిక పిహెచ్సి వైద్యాధికారి హిమబిందు ఆధ్వర్యంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరలో కొన్ని స్థలాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని జాతర సమయంలో వైద్యులు, ఏ ఎన్ ఎం లు సిబ్బంది అందుబాటులో ఉంటారని వారు తెలిపారు.వచ్చే భక్తులకు మెరుగైన వైద్యం అందే విధంగా డాక్టర్లు అందుబాటులో ఉంటారని జిల్లా డిఎమ్ హెచ్ఓ మధుసూదన్ అన్నారు..

అధికారుల నిరసన..

అక్షర దర్బార్,మహాదేవపూర్ : వికారాబాద్ జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ సిబ్బందిపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని నిరసిస్తూ మహాదేవపూర్ రెవిన్యూ మరియు మండల శాఖ అధికారులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రహ్లాద రాథోడ్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, రెవిన్యూ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో రైతు మృతి

అక్షర దర్బార్, దుగ్గొండి : విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని మందపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది.మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పరికెల గోవర్ధన్ తన వ్యవసాయ పనులకు నిమిత్తం తన పంటకు నీరు పెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడిక క్కడే మృతిచెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సై వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలను పరిశీలించి మృతుడి కుమారుడు శ్రీకాంత్ ఇచ్చిన పిరాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపాడు. మృతుడికి భార్య ఉమా, కుమారులు ప్రశాంత్ శ్రీకాంత్ లు ఉన్నారు. గోవర్ధన్ మృతితో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

లైంగిక వేధింపులు

- సీడ బ్ల్యూసీ మెంబర్ పై మహిళా ఉద్యోగి ఫిర్యాదు
- తోటి ఉద్యోగులతో సహా చైర్ పర్సన్ ను కలిసిన బాధితురాలు
- విషయం బయటకు రాకుండా అధికారుల జాగ్రత్తలు
- హన్మకొండ బాల రక్షా భవన్ లో ఘటన



అక్షరదర్బార్, హన్మకొండ : మహిళలపై లైంగిక వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు అనే తేడా లేకుండా కొందరు కామాంధులు రెచ్చిపోతున్నారు. ఇలాంటి ఘటనే హన్మకొండలోని బాల రక్షా భవన్‌లో తాజాగా వెలుగులోకి వచ్చింది. హన్మకొండ జిల్లా బాల రక్షా భవన్‌లోని ఓ వింగ్‌లో కౌన్సిలర్‌గా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగిపై అందులో పనిచేసే సీడబ్ల్యూసీ మెంబర్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కీచక ఉద్యోగి వేధింపులు భరించలేక సదరు మహిళ తోటి ఉద్యోగులతో కలిసి సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్‌కు ఫిర్యాదు చేయడం ఆ శాఖలో తీవ్ర చర్చనీయాంశమవుతోంది. అయితే.. ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా ఉన్నతాధికారులు జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం. లైంగిక వేధింపుల విషయాన్ని చైర్‌పర్సన్ ఉన్నతాధికారులకు తెలియపర్చారా..? లేదా అన్నది తెలియాల్సిఉంది. ఒకవేళ తెలియజేస్తే.. ఉన్తాధ◌ికారులు విచారణ జరుపుతారా..? ఆరోపణలు రుజువైతే సదరు సీడబ్ల్యూసీ మెంబర్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారు..? అన్నది ఆసక్తికరంగా మారింది.

బీఆర్ బీలో వరుస ఘటనలు

మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధీనంలో ప్రతి జిల్లాలో బాల రక్షా భవన్లు కొనసాగుతున్నాయి. ఒక్కో బాల రక్షా భవన్‌లో ఏడు వరకు విభాగాలు నిర్వహిస్తున్నారు. ఒక్కో విభాగంలో ఔట్ సోర్సింగ్ పద్దతిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. బాధితులైన చిన్నారులు, మహిళలకు కౌన్సెలింగ్ నిర్వహించడం.. విధి వంచితులకు భరోసా కల్పించడం వీరి విధి. కాగా, అలాంటి కౌన్సెలింగ్ కేంద్రాల్లో కొంతకాలంగా మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపుల ఘటనలు వరుసగా చోటుచేసుకుంటుండటం డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపుతోంది. కొంతకాలం కింద వరంగల్ బాల రక్షా భవన్‌లో మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపుల ఘటన మరవక ముందే ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లాలోనూ ఇలాంటి ఉదంతం వెలుగులోకి వచ్చింది. బాలరక్షాభవన్‌లో బాలికపై లైంగిక దాడి ఘటనను గోప్యంగా ఉంచారు. బీఆర్బీ అధికారికి విషయం తెలిసినా డిపార్ట్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లలేదు. దీంతో ఆ నోటా ఈనోట విషయం బయటపడటంతో ఉన్నతాధికారులు స్పందించి సదరు అధికారిపై వేటువేయడం గమనార్హం. తాజాగా హన్మకొండలోని బాల రక్షా భవన్‌లోనూ మహిళా ఉద్యోగిపై సీడబ్ల్యూసీ మెంబర్ లైంగిక వేధింపులు చోటుచేసుకోవడం మహిళా, శిషు సంక్షేమశాఖలో కలకలం రేపుతోంది.

పనుల్లో వేగం పెంచాలి

ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

అక్షరదర్బార్, నంగునూరు: రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అధికారులను ఆదేశించారు. నంగునూరు మండలం నర్మెటలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను ఆయిల్ ఫెడ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. అత్యాధునిక టెక్నాలజీ, అన్ని వసతులతో కూడిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నర్మెటలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో నూనె ఉత్పత్తి చేయడమే గాక.. ఫైనల్ ప్రొడక్ట్‌ను ఇక్కడ నుంచే నేరుగా మార్కెట్‌లోకి పంపనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను వేగవంతం చేసి వచ్చే జూన్ వరకు రైతులకు అందుబాటులోకి తేవాలని జంగా అధికారులను ఆదేశించారు.

పనులను పరిశీలిస్తున్న జంగా రాఘవరెడ్డి

వ్యాపారులతో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

మంత్రి సురేఖను కలిసిన ఆర్డీవో

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ ఆర్డీవోగా ఇటీవల నియమితులైన సత్యపాల్‌రెడ్డి మంగళవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖను ఓసిటీలోని క్యాంప్ ఆఫీసులో కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌గా నియమితులైన ఈసంపల్లి జోన్హా మంత్రినిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ మేరకు జీడబ్ల్యూఎంసీ ప్రాంతాల పురోగతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని నూతన అడిషనల్ కమిషనర్‌కు మంత్రి సూచించారు.

హాస్టళ్లను తనిఖీ చేసిన కలెక్టర్

అక్షరదర్బార్, హనుమకొండ: వసతిగృహాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం దామెర మండలంతోపాటు బాలసముద్రం క్రాస్ రోడ్ వద్ద గిరిజన సంక్షేమ బాలుర ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల గదులను పరిశీలించారు. అనంతరం స్టోర్ రూమ్‌లో నిలువ ఉంచిన బియ్యం, ఆహార పదార్థాలను పరిశీలించారు. కిచెన్‌షెడ్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారీని పరిశీలించి వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట పరకాల ఆర్డీవో నారాయణ, దామెర తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి ఇతర అధికారులు ఉన్నారు.

అర్హులకే లైసెన్స్

- గత ప్రభుత్వంలో అనర్హులకు, లీడర్ల బినామీలకు షాపులు
- దుకాణాల కేటాయింపుపై ప్రత్యేక కమిటీతో విచారణ
- అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు ..
- లక్ష్మీపురం మార్కెట్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ
- మేయర్, కలెక్టర్, కమిషనర్లతో కలిసి పరిశీలన
- రైతులు, వ్యాపారులు, విక్రయదారులతో మాటామంతి

అక్షరదర్బార్, వరంగల్: లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ కొండా సురేఖ అన్నారు. మంగళవారం మేయర్ గుండు సుధారాణి, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ, సంబంధిత శాఖల అధికారులతో కలిసి వరంగల్ లక్ష్మీపురం కూరగాయలు, పండ్ల మార్కెట్లను పరిశీలించారు. రైతులు, వ్యాపారులు, విక్రయదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో తాను శాసన సభ్యురాలిగా ఉన్నప్పుడు నిరుపేదలు, అర్హులను ఆదుకోవాలని మోడల్ మార్కెట్‌కు శంకుస్థాపన చేసి పనులు కూడా ప్రారంభించానని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొందరు నాయకుల అండతో అనర్హులు బినామీల పేరున దుకాణాలు కేటాయించుకొని విక్రయదారుల నుండి డబ్బులు వసూలు చేసుకుంటూ దందా నిర్వహిస్తున్నారని తెలిపారు. దుకాణాల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, అర్హులకు అన్యాయం జరిగిందన్నారు. ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసి విచారణ నిర్వహించి అర్హులకు మాత్రమే పారదర్శకంగా దుకాణాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు.

ఆర్టీసీ బస్టాండ్ పనుల పరిశీలన

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కూరగాయల మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కన్సల్టెన్సీ ద్వారా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించాలని అధికారులను సురేఖ ఆదేశించారు. అందులో పార్కింగ్, వర్మీ కంపోస్ట్, సోలార్ ఎనర్జీ, అంతర్గత రహదారులు, డ్రైనేజ్, వాహనాల రాకపోకలకు వేర్వేరు మార్గాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అధికంగా ఉన్న దుకాణ కిరాయిలను తగ్గించాలని మంత్రికి విక్రయదారులు విజ్ఞప్తి చేయగా వెంటనే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఫోన్‌లో సంప్రదించగా, సుముఖత వ్యక్తం చేస్తూ ప్రతిపాదనలు పంపాల్సిందిగా సురేఖను కోరారు. ఈ సందర్భంగా లక్ష్మీపురంలో రూ. 24 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల మ్యాప్ క్షేత్ర స్థాయిలో మంత్రి పరిశీలించారు. అదేవిధంగా ఆధునిక హంగులతో నిర్మిస్తున్న వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ పనులను పరిశీలించి, పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, మార్కెటింగ్ శాఖ కార్యదర్శి నిర్మల, రెవెన్యూ, మార్కెటింగ్, జీడబ్ల్యూఎంసీ, పోలీస్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంఠాత్మకూరు గ్రామంలో కార్డన్స్ సెర్చ్

47500 నిషేధిత వస్తువులు పట్టివేత..

అక్షర దర్బార్, పరకాల : పరకాల సబ్ డివిజన్ పరిధిలోని నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామంలో మంగళవారం పరకాల ఏసిపి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో పది బెల్ట్ షాపు నుండి 100 బీర్ బాటిల్స్, 150 క్వార్టర్ బాటిలను అదే విధంగా నిషేధిత అంబర్ గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు వీటన్నిటి విలువ దాదాపు 47500 ఉంటుందని ఏసిపి తెలిపారు. ఏసీపి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత విద్యవంతులుగా ఎదిగి ఉద్యోగాలు సాధించాలని కోరారు. అదేవిధంగా నిషేధిత అంబర్, గుట్కా ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు సిఐలు, నలుగురు ఎస్సైలు ,50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

: ఉద్యోగ సంఘాల జేఏసీ

విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని హనుమకొండ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఈమేరకు హనుమకొండ కలెక్టరేట్ ఆవరణలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. టీఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్ష విధించాలని డిమాండ్‌చేశారు. రైతుల ముసుగులో కొంత మంది పక్కా ప్రణాళికతో చేసిన సంఘటనగా పేర్కొంటూ కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిపై దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు ఆకవరపు శ్రీనివాస కుమార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం బాధ్యులు మురళీధర్ రెడ్డి ఉద్యోగ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు

మాజీ మంత్రి సత్యవతికి వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

జర్నలిస్ట్ కాలనీలో విద్యుధీకరణ పనులు

- రూ.5లక్షలు మంజూరు చేసిన మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్
- మాజీ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు

అక్షర దర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో గత ప్రభుత్వపాలనలో 58మంది జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ కాలనీలో విద్యుధీకరణ పనులు జరగకపోవడంతో జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కు జర్నలిస్టులు వినతిపత్రాన్ని అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ తన నిధులు నుండి రూ.5లక్షలు మంజూరు చేస్తానని, భవిష్యత్ అవసరాలను బట్టి మళ్ళీ సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సత్యవతిరాథోడ్ కు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే (ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ శ్రీనివాస్, జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చిర్రగోని ఉదయధీర్, ప్రధానకార్యదర్శి జిల్లెలమూడి మురళీమోహన్, కోశాధికారి జంపాల శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు

మహిళల భద్రతే షీటీం లక్ష్యం

జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షరదర్బార్, భూపాలపల్లి: మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల భద్రత కోసమే షీటీంలు పనిచేస్తున్నాయని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో షీటీం పోస్టర్లను ఎస్పీ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు, సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలు, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే షీటీం నంబర్ 87126 58162 కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రమేష్, షీటీం ఎస్ఐ ఫజల్ ఖాన్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, శిరీష, కానిస్టేబుల్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న షీటీం సభ్యులు

దాడి వెనుక కుట్ర!

- లగచర్ల ఘటనను సీరియస్‌గా తీసుకున్న రేవంత్ సర్కార్
- వికారాబాద్ జిల్లాలో 55 మంది అరెస్ట్..
- 3 మండలాల్లో ఇంటర్నెట్ బంద్..
- ఘటనపై నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన
- నిందితులను కఠినంగా శిక్షించాలని ఉద్యోగ జేఏసీ డిమాండ్

అక్షరదర్బార్, హైదరాబాద్: వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో కలెక్టర్ ప్రతీక్ జైన్ సహా పలువురు అధికారులపై జరిగిన దాడి ఘటనను రేవంత్ రెడ్డి సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్న ఈ ఘటనలో పోలీసులు ఇప్పటి వరకు 55 మందిని అరెస్టు చేశారు. అంతేకాకుండా.. దుద్యాల, కొడంగల్, బోంరాస్‌పేట మండలాల్లో ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపేశారు. అధికారులపై దాడి ప్రణాళిక ప్రకారమే జరిగినట్లుగా గుర్తించిన పోలీసులు.. దీని వెనుక పలువురు బీఆర్ఎస్ నేతలు ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. అధికార పార్టీ నేతలు కూడా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. కలెక్టర్, అధికారులపై దాడిచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఉద్యోగులు ఇవాళ నల్లబ్యాడ్జీలు ధరించి రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిరసన తెలిపారు. మరోపక్క.. బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఉద్యోగ జేఏసీ నేతలు డీజీపీని కలిసి ఫిర్యాదు చేశారు. మొత్తంగా లగచర్ల దాడి ఘటన కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య తీవ్ర ఉద్రిక్తతకు తెరలేపింది.

కారు, బైక్ ఢీ : ఇద్దరు మృతి

మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

మృతులు అమర్ సింగ్ తండా వాసులుగా గుర్తింపు

అక్షరదర్బార్, తొర్రూరు: మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం వద్దే కొత్తపల్లి గ్రామం వద్ద మంగళవారంరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతులు అమర్‌సింగ్ తండావాసులుగా స్థానికులు గుర్తించారు.

చిన్నగూడూరులో అంగడి ప్రారంభం

అక్షర దర్బార్, చిన్న గూడూరు : చిన్న గూడూరు మండల కేంద్రంలో మంగళవారం అంగడి ప్రారంభమైంది. నిత్యావసర సరుకులు అందుబాటులో ఉండేలా గ్రామస్తులంతా కలిసి వారాంతపు సంతను ఏర్పాటు చేశారు. ప్రజల సౌకర్యం కొరకు నిత్యావసర వస్తువులతో పాటు పశువుల క్రయవిక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు సుధగాని నగేష్, బత్యం రమేష్, రాజేందర్ రెడ్డి, జీవన్, జాంగిర్, శ్రీను, ఉపేందర్, జి శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖలో సేవలకు గౌరవం

హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ కు అతి ఉత్కృష్ట సేవా పతకం

అక్షరదర్బార్, వరంగల్ : పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు కేంద్ర ప్రభుత్వం అందజేసే అతి ఉత్కృష్ట సేవా పతకానికి కేయూసీ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న మల్లారెడ్డితోపాటు హనుమకొండ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కే మహేష్ ఎంపికయ్యారు. అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికైన మల్లారెడ్డి దామెర మండలం కొగిలివాయి గ్రామానికి చెందిన వారు. 1990లో పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి గూడూరు, కొత్తగూడ, సంగెం, సుబేదారి పోలీస్ స్టేషన్‌లో పనిచేశారు. అధికారుల నుండి పలు రివార్డులు, ప్రశంసపత్రాలతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం నుండి సేవా పతకాలను అందుకున్నారు. అలాగే హనుమకొండ కమలాపూర్ ప్రాంతానికి చెందిన మహేష్ 1996లో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో చేరి సీసీఎస్, మిల్స్ కాలనీ, జనగామ పోలీస్ స్టేషన్లలో సమర్థవంతంగా విధులు నిర్వహించారు. పోలీస్ అధికారుల నుండి రివార్డులతోపాటు జిల్లా కలెక్టర్ నుండి ప్రశంసపత్రాలను అందుకున్నాడు. అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికైన మల్లారెడ్డి, మహేష్‌ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.